# మొక్కజొన్న సాగుపై మక్కువ

- ముందస్తు వర్షాలతో పెరిగిన పంట
- తక్కువ పెట్టుబడి.. ఎక్కువ లాభాలు



చిన్నంబావిలో మొక్కజొన్న సాగు

**చిన్నంబావి:** మొక్కజొన్న సాగుపై రైతులు మక్కువ పెంచుకున్నారు. మండలంలో గతేడాదితో పోల్చితే సుమారు రెట్టింపు సాగైనట్లు వ్యవసాయశాఖాధికారులు తెలిపారు. చెరువులు, కుంటల్లో నీళ్ల సరిగ్గా లేకపోవడం, భూగర్భ జలాలు తగ్గడం, పెట్టుబడి తక్కువ, పంటమార్పిడి విధానం, కరెంట్ స్థితిగతులు పంట త్వరగా కోతకు వస్తుందనే ఆలోచనతో రైతులు వీటి సాగుపై దృష్టి సారించారు. గతేడాది మండలంలో సుమారు 2,300 ఎకరాల్లో సాగుచేస్తే ఈ ఏడాది 7వేల ఎకరాల్లో సాగైనట్లు వ్యవసాయశాఖ ద్వారా తెలిసింది.

**తగ్గిన భూగర్భజలాలు.. పెరిగిన సాగు**

వరితో పోల్చితే మొక్కజొన్న సాగుకు నీరు తక్కువ అవసరం ఉంటుంది. మొక్కజొన్న చేను ప్రారంభదశలో మినహా తర్వాత వారం రోజులకు ఒకసారి నీళ్లపడితే సరిపోతాయి. రైతులు పెట్టుబడి తక్కువ అయ్యేలా సాగు చేపట్టారు. ప్రస్తుతం పలు చోట్ల ఇంకా విత్తుతున్నారు. వర్షాలు కూడా ముందుగానే రావడంతో జూన్ నెలలోనే పంటను సాగుచేశారు. పంటత్వరగా అయిపోయి రెండోపంటగా మినుము లు చేయొచ్చనే ఆలోచనతో రైతులు ఆసక్తి చూపుతున్నారు.

### విస్తీర్ణం పెరిగింది

మండలంలో మొక్కజొన్న సాగు పెరిగింది. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది పెరిగింది. పెట్టుబడి తక్కువ పని కూడా వుండటంతో వీటి సాగువైపు రైతులు ఆసక్తి చూపుతున్నారు. అదేవిధంగా కేవలం వర్షంపై ఆధారపడి ఎక్కువ మంది రైతులు పంటను సాగు చేస్తున్నారు. మార్కెట్‌లో కూడా మక్కలకు మంచి డిమాండ్ ఉంది.

– మురళీధర్, మండల వ్యవసాయాధికారి

### నాలుగు ఎకరాల సాగు



ఆరు ఎకరాల భూమిలో నాలుగు ఎకరాల్లో మొక్కజొన్న పంటను సాగు చేశాను. గతేడాది ఒకే పంటగా మినుము పంట వేశాం. ఈ ఏడాది కొంతకాలం ముందర కావడంతో మొక్కజొన్న సాగు చేశాం. పని తక్కువ వుండటం పెట్టుబడి కూడా తక్కువగా ఉండటంతో మొక్కజొన్నను సాగు చేశాం.

–మహేశ్, గూడెం గ్రామం

# 'గృహజ్యోతి' పకడ్బందీగా అమలు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి:** జిల్లాల్లో అర్హులైన వారందరికీ గృహజ్యోతి 200 యూనిట్ల ఉచిత కరెంటు పథకాన్ని అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో విద్యుత్‌శాఖ అధికారులతో కలెక్టర్ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహజ్యోతి పథకం ద్వారా రాష్ట్రంలోని అర్హులైన ప్రతిఇంటికి మాసానికి 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా 44వేల మంది లబ్ధిపొందలేదని విద్యుత్ అధికారులు తెలిపారు. వీటిపై పథకం ఎందుకు అమలవుతలేదో రిపోర్టు అందించాలన్నారు. ఈ సమావేశంలో ఇంజినీర్ రాజశేఖర్ పాల్గొన్నారు.

**వ్యాధులు ప్రబలకుండా చూడాలి**

**వనపర్తి:** జిల్లాలోని అన్ని ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలల్లో, వసతి గృహాల్లో విద్యార్థులకు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పరిశుభ్రత వాతావరణం కల్పించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీఈవోలు, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలల ప్రిన్సిపల్స్‌తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందే ప్రమాదం ఉన్న నేపథ్యంలో వసతి గృహాల్లో పరిశుభ్రత వాతావరణం కల్పించాలన్నారు. వనమహోత్సవంలో లక్ష్యాలను సాధించేందుకు పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. సమావేశంలో అదనపుకలెక్టర్ యాదయ్య, ఆర్డీఓ సుబ్రహ్మణ్యం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీనివాసులు, డీఆర్‌డీవో పీడీ ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# 'హామీలు నెరవేర్చడంలో మంత్రి జూపల్లి విఫలం'



మాట్లాడుతున్న బీజేపీ రాష్ట్ర నాయకుడు ధారాసింగ్

**వీపనగండ్ల:** మంత్రి జూపల్లి కృష్ణారావు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కల్లబొల్లి మాటలతో కాలాన్ని వెల్లదీస్తున్నారని బీజేపీ రాష్ట్ర నాయకుడు ధారాసింగ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఉమ్మడి మండలాల్లోని రైతులకు ప్రయోజనం చేకూర్చే సింగోటం, గోపల్‌దిన్నె లింక్ కాల్వ నిర్మాణంలో మంత్రి పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యుడు నరేష్, మండల పార్టీ అధ్యక్షుడు ఆవుల నారాయణ, రాకేష్, గోపాల్ పాల్గొన్నారు.

**మెజార్టీ స్థానాల్లో గెలవాలి**

**చిన్నంబావి:** రానున్న స్థానిక ఎన్నికల్లో బీజేపీ విజయం కోసం కృషి చేయాలని నియోజకవర్గ నాయకుడు ధారాసింగ్ అన్నారు. ఆయన బుధవారం మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు బొగ్గుకురుమయ్య అధ్యక్షతన సమావేశంలో పాల్గొని మాటాడారు. బీజేపీ ఎదుగుదలను ఓర్వలేని కాంగ్రెస్, బీఆర్‌ఎస్ విషప్రచారం చేస్తున్నాయన్నారు.

## క్లుప్తంగా

### నాణ్యమైన భోజనం అందించాలి



**మదనాపురం:** నాణ్యమైన భోజనం ఏర్పాటు చేయకుంటే కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తానని మండల ప్రత్యేక అధికారి మల్లికార్జున్ అన్నారు. మండల కేంద్రంలో ఎస్సీ గురుకుల పాఠశాలలో గురువారం వారు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పరిసరాలను పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేశారు. భోజనం వంట చేసే సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రుచికరమైన వంట ఏర్పాటు చేయకుంటే కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తానని హెచ్చరించారు.

### రశీదు తప్పనిసరిగా తీసుకోవాలి

**పాన్‌గల్:** ఎరువుల దుకాణాల్లో రైతులు కొనుగోలు చేసిన విత్తనాల రశీదును తప్పనిసరిగా తీసుకోవాలని ఏడీఏ తిప్పేస్వామి అన్నారు. గురువారం మండలంలోని బుసిరెడ్డిపల్లి గ్రామంలో ఎరువుల దుకాణాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన స్టాక్ వివరాలు, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ.. ప్రభుత్వ నిబంధనలను తప్పక పాటించాలన్నారు. ఆయన వెంట ఇన్‌చార్జ్ ఏఓ డాకేశ్వర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**ఫర్టిలైజర్ దుకాణాలు తనిఖీ**

**గోపాల్‌పేట:** రైతులు పంటలకు మందులు తీసుకున్న తర్వాత తప్పనిసరిగా రశీదు ఇవ్వాలని జిల్లా వ్యవసాయ అధికారి ఆంజనేయులు గౌడ్ అన్నారు. మండలంలోని బుద్దారం, ఆయా గ్రామాల్లోని ఫర్టిలైజర్ దుకాణాలను గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి కరుణశ్రీ, ఏఈఓలు పాల్గొన్నారు.

### ఉపకరణాల పంపిణీ

**కొత్తకోట రూరల్:** మండలంలోని రామనంతాపురం గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు టీజీ మహేశ్ భూత్యూర్ గ్రామానికి చెందిన శ్రీనుకు నలుగురు కూతుళ్లు ఉన్నారు. ఓ కూతురు టైలర్ పనిచేస్తుండటంతో వారి ఆర్థికస్థితులను గమనించి గురువారం మహేష్ కుట్టుమిషన్, పలువురికి వృద్ధులకు వాకింగ్‌స్టిక్స్‌ను అందజేశారు. కార్యక్రమంలో సురేందర్, రాజవర్ధన్, భరత్, బాలస్వామి పాల్గొనారు

### నైపుణ్యాలు పెంపొందించాలి

**పాన్‌గల్:** విద్యార్థుల్లో పఠన నైపుణ్యం పెంపొందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని ఎంఈఓ శ్రీనివాసులు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలల్లో కాంప్లెక్స్ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. హాజరుశాతం, దుస్తుల పంపిణీ, తదితర అంశాల నమోదుపై వివరించారు. సమావేశంలో కాంప్లెక్స్ హెచ్‌ఎం విజయ్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

### మొక్కలు నాటాలి

**పాన్‌గల్:** ప్రతిఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఎంఈఓ శ్రీనివాసులు, కాంప్లెక్స్ హెచ్‌ఎం విజయ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో కిచెన్ గార్డెన్‌లో ఎన్‌జీసీ-ఎకోక్లబ్ ఆధ్వర్యంలో మొక్కలను నాటారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు మల్లేశ్‌కుమార్ పాల్గొన్నారు.

### దరఖాస్తులు పరిశీలించాలి

**పాన్‌గల్:** మండలంలోని వివిధ గ్రామాల్లో రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని తహసీల్దార్ అబ్రహంలింకన్ సిబ్బందికి సూచించారు. గురువారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సిబ్బందితో సమావేశం నిర్వహించారు. దరఖాస్తులపై సంబంధిత రైతులకు నోటీసులు అందజేసి వారు ఇచ్చే సమాధానంపై పరిష్కరించాలన్నారు. సమావేశంలో డీటీ ఆశోక్‌నాయుడు, ఆర్‌ఐలు తిరుపతయ్య, మహేశ్ పాల్గొన్నారు.

### హామీలు నెరవేర్చండి

**కొత్తకోట రూరల్ :** ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు, రైతుల సమస్యలను పరిష్కరించాలని బీజేపీ కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి గురువారం అదనపు కలెక్టర్ జి.వెంకటేశ్వర్లకు వినతిపత్రం అందజేశారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా రూ.2 లక్షల రుణమాఫీ ఇంతవరకు చాలా మందికి మాఫీ కాలేదన్నారు. కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వెంకట్‌రెడ్డి, కిసాన్‌మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### అవకాశాలు వినియోగించుకోవాలి

**ఖిల్లాఘనపురం:** అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ సుగుణ, ఎంపీడీఓ సునీత, ఎంఈఓ జయశంకర్ అన్నారు. గురువారం మండలంలోని ఉప్పరిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో పూర్వవిద్యార్థులు, హెచ్‌ఎం ఉమామహేశ్వర్‌రెడ్డి అందించిన టై, బెల్టులు, బూట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఉమామహేశ్వర్‌రెడ్డి, పాఠశాల చైర్మన్ రేణుక పాల్గొన్నారు.

### లైంగికదాడి హేయమైన చర్య

**వనపర్తి రూరల్:** ఒడిస్సా ఎన్‌ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు ఉద్దీన్ ప్రధాన్ మైనర్ బాలికపై లైగింక దాడి హేయచర్యఅని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శివకుమార్ అన్నారు. గురువారం పెబ్బేరు పట్టణంలో సుభాష్ చౌరస్తాలో సంఘం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. అనంతరం శివకుమార్ మాట్లాడుతూ.. ఉద్దీన్ ప్రధాన్ బాలికపై పాల్పడం దారుణ సంఘటన దేశాన్నే తలదించేలా చేసిందన్నారు. నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్తిక్, శివ, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

### కేఎల్‌ఐ డీ-1 కాల్వకు మరమ్మతులు చేపట్టరూ..

**పాన్‌గల్:** మండలంలోని తెల్లరాళ్ళపల్లితండా సమీపంలో ఉన్న కేఎల్‌ఐ డీ-1 కాల్వకు మరమ్మతులు చేయాలని కోరుతూ తండా రైతులు గురువారం నాగర్‌కర్నూల్ జిల్లా ఇరిగేషన్ ఈఈ రవీందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. తండా సమీపంలో ప్రవహిస్తున్నా కేఎల్‌ఐ డీ-1 కాల్వ మరమ్మతు పనులు నాగర్‌కర్నూల్ జిల్లా పరిధిలోకి వస్తుందని వనపర్తి జిల్లా అధికారులు తెలుపడంతో ఇరిగేషన్ అధికారులకు వినతిపత్రం అందజేసినట్లు రైతులు పేర్కొన్నారు. కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా నాయకుడు బాల్యానాయక్ పాల్గొన్నారు.

### పందుల దొంగలతో అప్రమత్తంగా ఉండండి

**పాన్‌గల్:** జిల్లాలో అనేక గ్రామాల్లో పందులను దొంగిలిస్తున్నారని దీంతో పందుల యజమానులు అప్రమత్తంగా ఉంటూ వాటిని కాపాడుకోవాలని ఎస్‌ఐ శ్రీనివాసులు యజమానులకు సూచించారు. గురువారం పోలీస్‌స్టేషన్ ఆవరణలో మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో ఉన్న పందుల యజమానులకు అవగాహన కల్పించారు. సమావేశంలో హెచ్‌సీ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

### డీలర్లు యూరియా అందుబాటులో ఉంచాలి

**అమరచింత:** రైతులకు యూరియాను అందుబాటులో డీలర్లు ఉంచకపోతే చర్యలు తప్పవని ఏడీఏ దామోదర్ అన్నారు. మండలంలోని పలు ఫర్టిలైజర్ దుకాలను గురువారం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా షాపుల్లో యూరియా, ఎరువులు, పురుగుల మందుల స్టాక్ వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సకాలంలో అన్ని ఎరువులతో పాటు యూరియాను అందుబాటులో ఉంచుతున్నదన్నారు. కొంతమంది డీలర్లు అవసరం మేరకు యూరియాను తెప్పించుకోలేకపోతున్నారని దీంతో రైతులు మండలాలకు వెళ్లాల్సిన పరిస్థితి తమ దృష్టికి వచ్చిందన్నారు. యూరియా బస్తాలు లేనిపక్షంలో లైసెన్స్‌లు రద్దు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఏఓ అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

### జాషువా కవిత్వాలు మరువలేనివి

**వనపర్తిటౌన్:** జాషువా కవిత్వాలు, సేవలు మరువలేనివని మహనీయుల స్ఫూర్తివేదిక రాష్ట్ర చైర్మన్ రాజారాం ప్రకాశ్ అన్నారు. గురువారం పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో జాషువా వర్ధంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ ఉత్తరయ్య, కవులు బూరోజు గిరిరాజాచారి, నరసింహశర్మ, బాలస్వామినాయుడు, రజక సంఘం జిల్లా అధ్యక్షుడు బండలయ్య పాల్గొన్నారు.

### ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించండి

**ఖిల్లాఘనపురం:** ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ గురువారం యూఎస్‌పీసీ నాయకులు ఉప తహసీల్దార్ లక్ష్మికాంత్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సంఘం రాములు, నరసింహ, లింగన్న ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో అమావాస్య పూజలు



అచ్చుతాపురంలో పల్లకిసేవ నిర్వహిస్తున్న భక్తులు

**కొత్తకోట రూరల్:** మండలంలోని కానాయపల్లి స్టేజీ సమీపంలో శ్రీ దత్తకోటి లింగేశ్వరస్వామి ఆలయంలో గురువారం అమావాస్య పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భక్తులు అర్చకులచే రుద్రహోమం ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నదానం ఏర్పాటు చేశారు.

**వనపర్తి రూరల్:** మండలంలోని అచ్యుతాపురం గ్రామంలోని గుంటి పంచముఖి ఆంజనేయస్వామి ఆలయంలో గురువారం అమావాస్య సందర్భంగా అర్చకులు నవీన్‌కుమార్‌శర్మ స్వామి వారికి అభిషేకం, అర్చన, నైవేద్యం, మహామంగళహారతి తదితర పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. పెబ్బేరులో చౌడేశ్వరీ అమ్మవారి పుట్టినరోజు సందర్భంగా అభిషేకం, కుంకుమార్చన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నరేందర్‌స్వామి, రమేష్‌శర్మ పాల్గొన్నారు.

**వీరభద్రస్వామికి ప్రత్యేక పూజలు**

**ఖిల్లాఘనపురం:** మండల కేంద్రంలోని వీరన్నగుట్టపై వెలిసిన భద్రకాళి సమేత వీరభద్రస్వామి ఆలయం దగ్గర గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామానికి చెందిన కమ్మరి గోపి ఆధ్వర్యంలో అభిషేకం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో యువకులు, పెద్దలు పాల్గొని నిర్వాహకులకు సహకారం అందించారు.

# ఘనంగా కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు



వనపర్తిలో కేక్ కట్ చేస్తున్న మాజీమంత్రి నిరంజన్‌రెడ్డి

**వనపర్తి విద్యావిభాగం:** సమకాలిన పరిస్థితులపై సమగ్ర అవగాహన సమర్థ నాయకులు కేటీఆర్‌అని మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి అన్నారు. గురువారం కేటీఆర్ పుట్టిన రోజు సందర్భంగా నిరంజన్‌రెడ్డి నివాసంలో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి సంబరాలు జరుపుకొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కేక్ కట్‌చేసి స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, మాజీ కౌన్సిలర్ తిరుమల్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

**అమరచింత:** మండలంలో కేటీఆర్ జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. బీఆర్‌ఎస్ నాయకులు కేక్‌కట్‌చేసి సంబరాలను జరుపుకొన్నారు.కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ రాజేందర్ సింగ్, పట్టణ, మండల పార్టీల అధ్యక్షుడు నరసింహులు గౌడ్ పాల్గొన్నారు.

**వనపర్తి రూరల్:** పెబ్బేరు మండలంలో కేటీఆర్ పుట్టినరోజును బీఆర్‌ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. సుబాష్‌చౌరస్తాలో కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు దిలీప్‌కుమార్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు వనం రాములు తదితరులు పాల్గొన్నారు.

**ఖిల్లాఘనపురం:** మండల కేంద్రం బస్టాండ్ వద్ద కేటీఆర్ జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల కమిటీ అధ్యక్షుడు రాళ్ళకృష్ణయ్య, మాజీ ఎంపీపీ కృష్ణానాయక్, మాజీ జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మారెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో జిల్లా వడ్డెర సంఘం అధ్యక్షుడు భూమయ్య, సత్యం, బుచ్చిబాబుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**పాన్‌గల్:** మండలకేంద్రంలో కేటీఆర్ జన్మదినదినాన్ని ఘనంగా నిర్వహించారు. కేక్‌కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్‌నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు వీరసాగర్, ఉపాధ్యక్షులు తిలకేశ్వర్‌గౌడు పాల్గొన్నారు.

**ఆత్మకూర్:** బీఆర్‌ఎస్ మండల రవియాదవ్ ఆధ్వర్యంలో కేటీఆర్ జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్‌చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు శ్రీధర్‌గౌడ్, బంగారు శ్రీనివాసులు, వీరేషలింగం, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రి, లక్ష్మీకాంత్‌రెడ్డి, కోటేష్ పాల్గొన్నారు.

# టీయూసీఐ ధర్నాను విజయవంతం చేయండి



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

**ఖిల్లాఘనపురం:** కార్మిక సమస్యల పరిష్కారానికి రాష్ట్రశాఖ పిలుపు మేరకు ఈ నెల 31న రాష్ట్రంలోని అన్ని జిల్లాల కేంద్రాల్లో నిర్వహించే ధర్నాలో కార్మికులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి సాంబశివుడు పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని మానాజీపేటలో కార్మికులతో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ధర్నా కరపత్రాలను విడుదల చేసి మాట్లాడారు. కార్మికులకు కనీస వేతనం చట్టాన్ని అమలు చేస్తామని, సంఘటిత, అసంఘటితరంగ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. ప్రస్తుతం వాటిని గాలికి వదిలేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు గడుస్తున్నా ఇంతవరకు కార్మికశాఖ మంత్రిని నియమించలేదని.. దీనిని బట్టి కార్మికులపై ప్రభుత్వానికి ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థమవుతుందన్నారు. సమస్యల పరిష్కారానికి చేపట్టే ధర్నాలో కార్మికులు అధికసంఖ్యలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గణేష్, గ్రామ అధ్యక్షుడు తలారి నాగరాజు, కార్యదర్శి వెంకటేష్, కార్మికులు మల్లేష్, వెంకటేష్, శేఖర్, రాములు, శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా చౌడేశ్వరిమాత జయంతి



ఆత్మకూర్‌లో పాల్గొన్న భక్తులు, ప్రజాప్రతినిధులు

**ఆత్మకూర్:** చౌడేశ్వరి మాత జయంతిని గురువారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మండలంలోని తిప్పడంపల్లి గ్రామంలో జలాభిషేకం, ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. పూజల్లో మాజీ ఎంపీపీలు శ్రీనివాసులు, వీరేశలింగం, బీఆర్‌ఎస్ మండలఅధ్యక్షుడు రవికుమార్, పీఏసీఎస్ అధ్యక్షుడు లక్ష్మీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**వీపనగండ్ల:** మండలంలోని తూముకుంట గ్రామంలోని చౌడేశ్వరి జయంతిని తొగుట వీరక్షత్రియ సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్‌కు జట్లు శ్రీనివాలు అమ్మవారికి 60తులాల వెండి కవచాన్ని వితరణగా అందజేశారు. అనంతరం కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

### పాతపెన్షన్ అమలుకు పోరాటం

**అమరచింత :** ఉపాధ్యాయులకు పాతపెన్షన్ విధానాన్ని వర్తింప చేయాలని పీఆర్‌టీయు జిల్లా అధ్యక్షుడు బౌద్దారెడ్డి అన్నారు. సంఘం సభ్యత్వ నమోదులో అన్ని ప్రభుత్వ పాఠశాలలను గురువారం సందర్శించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, మండల అధ్యక్షుడు రాజు పాల్గొన్నారు.

### సీజనల్ వ్యాధులను అరికట్టాలి

**వనపర్తి రూరల్:** సీజనల్ వ్యాధులపై జాగ్రతలు తీసుకోవాలని డీఎంహెచ్‌ఓ శ్రీనివాసులు వైద్యులకు సూచించారు. పెబ్బేరు పట్టణంలోని పీహెచ్‌సీని గురువారం ఆయన అకస్మికంగా తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలో రికార్డులు,హజర్ రిజిస్టర్ ,ఈడిడి క్యాలెండర్ తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి ప్రవళిక, సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

### మెనూ ప్రకారం భోజనం అందించాలి

**పాన్‌గల్:** విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం నాణ్యతగా అందించాలని డీఆర్‌డీఓ, మండల ప్రత్యేకాధికారి ఉమాదేవి అన్నారు. గురువారం మండలకేంద్రంలోని కస్తూర్బాను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్నా భోజనం, ని ల్వ సరుకులు, బియ్యాన్ని,రికార్డులను పరిశీలి ంచారు. కార్యక్రమంలో ఎస్‌ఓ హేమాలత, ఉ పాధ్యాయ బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

### బాధిత కుటుంబానికి ఆర్థిక చేయూత

**వీపనగండ్ల:** మండలంలోని కల్వరాల్ల గ్రామానికి చెందిన గంగారాం ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. దీంతో అతడి కుమారుడు కోట్ల సాయిబాబా 1995-96 బ్యాచ్ 10వ తరగతి వరకు చదువుకోగా వారి స్నేహితులు ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని రూ.35,216లు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీచర్ గంగులు, సూర్యనారాయణ, రఘు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

### రుచికరమైన భోజనం ఇవ్వాలి

**ఆత్మకూర్:** వసతి గృహాల్లో చదువుకుంటున్న విద్యార్థులకు నాణ్యమైన భోజనం ఇవ్వాలని మున్సిపల్ కమిషనర్ శశిధర్ అన్నారు. గురువారం బీసీ హాస్టల్‌ను ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఝాన్సీరెడ్డి, అనూష, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

### రామన్‌పాడులో పూర్తిస్థాయి నీటిమట్టం

**మదనాపురం:** మండలంలోని రామన్‌పాడు జలాశయంలో గురువారం పూర్తిస్థాయి నీటిమట్టం.. సముద్రమట్టానికి పైన 1,021 అడుగులు ఉన్నట్లు ఏఈ వరప్రసాద్ తెలిపారు. జూరాల ఎడమ కాల్వ నుంచి 820 క్యూసెక్కులు, సమాంతర కాల్వ నుంచి 200 క్యూసెక్కుల వరద జలాశయానికి చేరుతుండగా.. ఎన్టీఆర్ కాల్వకు 1,001 క్యూసెక్కులు, కుడి, ఎడమ కాల్వలకు 35 క్యూసెక్కులు, తాగునీటి అవసరాలకు 20 క్యూసెక్కులు వినియోగిస్తున్నట్లు వివరించారు.

### వరి నాటు ధ్వంసం.. ఇద్దరిపై కేసు నమోదు

**పాన్‌గల్:** వరి నాటు ధ్వంసం చేసిన సంఘటనపై గురువారం ఇద్దరిపై కేసు నమోదైనట్లు ఎస్‌ఐ శ్రీనివాసులు తెలిపారు. ఎస్‌ఐ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కేతేపల్లి గ్రామానికి చెందిన తలకంటి తిరుపతిరెడ్డికి చెందిన సర్వేనెం. 528లో 3-38 గుంటల పొలంలో గురువారం రోజు వరినాటు వేస్తుంటే పాలివారైన తలకంటి వెంకట్‌రెడ్డి, అతడి భార్య సునీత అక్రమంగా పొలంలోకి ప్రవేశించి వరినాటును చెడగొట్టి ధ్వంసం చేశారు. దీని విలువ రూ.20వేల వరకు ఉంటుందన్నారు. వెంకట్‌రెడ్డి, సునీతపై చర్యలు తీసుకోవాలని తిరుపతిరెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

### ఎన్నికల్లో సత్తాచాటుదాం

**ఖిల్లాఘనపురం:** స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తాచాటాలని బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అయ్యంగారి ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. గురువారం మండల కేంద్రంలో పద్మశాలి కల్యాణ మండపంలో బీజేపి మండలశాఖ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన మండల ఇంచార్జి సీతారాములు, ఎన్నికల కన్వీనర్ సత్యనారాయణ, మండల అధ్యక్షుడు బుచ్చిబాబుగౌడ్‌లతో కలిసి మాట్లాడారు. కార్యక్రమంలో రాంరెడ్డి, రవినాయక్, ఆశన్న పాల్గొన్నారు.

### చికిత్స పొందుతూ కానిస్టేబుల్ మృతి

**గోపాల్‌పేట:** బ్రెయిన్‌స్ట్రోక్‌తో ఓ కానిస్టేబుల్ గురువారం హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ మృతి చెందాడు. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు.. పాన్‌గల్ మండలం రేమొద్దుల గ్రామానికి చెందిన శివకుమార్ (40) రేవల్లి పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. పది రోజుల క్రితం అనారోగ్యానికి గురయ్యాడు. పాలమూరులో చికిత్స పొందుతుండగానే బ్రెయిన్ స్ట్రోక్ వచ్చింది. అక్కడినుంచి మెరుగైన వైద్యంకోసం హైదరాబాద్ కిమ్స్ ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ గురువారం ఉదయం మృతి చెందాడు.

### పీఆర్సీని వెంటనే ప్రకటించాలి

**వీపనగండ్ల:** పీఆర్‌సీని వెంటనే ప్రకటించాలని పీఎస్‌యూటీఎఫ్ మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం తహసిల్దార్ వరలక్ష్మీకి వినతిపత్రాన్ని అందజేశారు. ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంఘం మండల అధ్యక్షుడు రామచంద్రయ్య డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కురుమూర్తి, బాలీశ్వరయ్య, లోకయ్య, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి

**ఆత్మకూర్:** కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, నాలుగు లేబర్‌కోడ్‌లను వెంటనే విరమించుకోవాలని టీయూసీఐ రాష్ట్ర అధ్యక్షుడు తిరుపతిరెడ్డి అన్నారు. గురువారం ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో విలేకరులతో మాట్లాడారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి పెద్దఎత్తున ఉద్యమాలను చేపట్టనున్నామన్నారు. ఈ నెల 31న జిల్లా కేంద్రంలో ధర్నాలు, ర్యాలీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రసాద్, రాష్ట్రనాయకుడు హనుమంతు ఉన్నారు.

### సభ్యత్వాల నమోదు

**ఆత్మకూర్:** పీఆర్టీయూ ఉపాధ్యాయ సంఘం సభ్యత్వాల నమోదు కార్యక్రమాన్ని గురువారం పట్టణంలో సంఘం జిల్లా అధ్యక్షుడు బౌద్దారెడ్డి, ప్రధానకార్యదర్శి చంద్రశేఖర్‌ల ఆధ్వర్యంలో ముమ్మరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల సభ్యత్వాలు నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు రాఘవేందర్, విజయ్ తదితరులు ఉన్నారు.